
# ఎండమావి



— డి.వి.వి. రాజేశ్వరరావు

ప్రశాంత్ కాలనీ...

పేరుకు తగ్గట్టుగా అక్కడ వాతావరణం ప్రశాంతంగా, ఆహ్లాదకరంగా ఉండటం వలన అఫీషియల్స్ ఎక్కువమంది ఆ కాలనీలో ఉండడానికి ఉత్సాహం చూపిస్తారు.

250 ఇళ్లు గల ఆ కాలనీలో విద్యాధికులు, ఉన్నతాధికారులు ప్రశాంతంగా జీవితాన్ని గడుపుతున్నారు.

అవిశ్రాంతిగా తిరిగే కాలచక్ర గమనంలో ఆ కాలనీ 15 వ జన్మ దిన వేడుక జరుపుకుంది.

ఒక శుభోదయం...

ఫ్లాట్ నెంబరు 116 ఇంటిలో...

"శ్రీశ్రీశ్రీ మురళి నృత్య కళా నికేతన్" వెలిసింది.

కరపత్రాలు పంచారు. సారాంశమేమంటే?!! ఈ సంస్థలో కూచిపూడి, భరతనాట్యం నేర్పిస్తారు. ఇందులో తర్ఫీదు పొందే విద్యార్థులకు, నృత్యంలో డిప్లొమా పొందడానికి ఈ సంస్థ తోడ్పడుతుంది. నాట్య శాస్త్రానికి ఒక ఉన్నత స్థానాన్ని కల్పించి, ఆంధ్రదేశమంతటా నాట్యకళాభివృద్ధి గావించి, తద్వారా విద్యార్థులను మంచి కళాకారులుగా తీర్చిదిద్దాలనే సత్సంకల్పంతో ప్రశాంత్ కాలనీలో ప్రారంభించబడింది.

విషయం తెలుసుకున్న స్థానికులు తమ పిల్లల మనోవికాసానికైతేనేమి, మంచి కళాకారులుగా తీర్చిదిద్దాలనైతేనేమి, శారీరకంగా మంచి వ్యాయామమనైతేనేమి, చివరికి నలుగురితో నారాయణ—కనీసం కాలక్షేపంగానైనా ఉంటుందని తమ పిల్లలను ప్రోత్సహించి కళానికేతన్‌లో చేర్పించారు.

చిన్న పెద్ద అంతా కలిసి 50 మంది విద్యార్థులుండటం వలన వారి వారి వయోపరిమితిని బట్టి, వేరు వేరు తరగతులుగా విభజించి, చదువుకు ఆటంకం కలుగకుండా ప్రత్యేక శ్రద్ధతో సంస్థను నడిపిస్తున్నాడు డాన్స్ మాస్టర్ "మురళి".

మహా అందగాడు కాకపోయినా గానీ, అతనిలో ఏదో ఆకర్షణ అందరినీ ఆకట్టుకుంటుంది. స్వతహాగా మంచి మాటకారితనం, ఎవరితోనైనా మంచిగా కలిసిపోయే మనస్తత్వం, సమయోచితంగా ప్రవర్తించే సమయస్ఫూర్తి, మూర్తీభవించిన యువకుడు. మురళి అంటే అందరికీ ఆప్తుడు. అభిమాని.

గతంలో ఆరునెలలు గడిచిపోయాయి.

సాయం సంధ్యా సమయం...

సీనియర్స్ డాన్స్ క్లాస్ జరుగుతోంది. 14 సంవత్సరాల నుంచి 20 సం.ల వయసులో ఉన్న అమ్మాయిలు 8 మంది మాష్టరు చెబుతున్న కొత్త పాఠానికి అనుగుణంగా ఏకదీక్షగా సాధన చేస్తున్నారు.

పదవిన్యాసానికి సిరిమువ్వల లయ మాధుర్యంగా వినిపిస్తోంది...

"హలో ! మురళీ..."

"అరే ! యాద్గిరి? !... హైద్రాబాద్ నుండి ఎప్పుడొచ్చావ్?"

"ఇదే రావడం..."

"ఒక్క నిమిషం...అలా కూర్చోరా..."

"అమ్మాయిలూ ఈ రోజు చెప్పినది ప్రాక్టీస్ చేస్తూ ఉండండి..." సాధనకు అంతరాయం కలిగేసరికి అమ్మాయిలలో కాస్త చిరాకు కల్గినా, ఎవరిమటుకు వాళ్లు ప్రాక్టీస్ చేస్తున్నారు.

"ఆఁ !...ఇప్పుడు చెప్పరా"

"ఏముంది? షరామామూలే. ఒక ముఖ్యమైన పని ఉందిరా. నీ సహకారం ఉండాలి"

"నా హెల్ప్ నీకెప్పుడూ ఉంటుంది గానీ, అసలు విషయం చెప్పరా బాబూ !...

"సునీల్ ప్రొడక్షన్స్" అని ఒక కొత్త సంస్థకి ప్రస్తుతం నేను డైరెక్టర్‌ని.

"కంగ్రాట్స్ !"

"మేము తీయబోయే పిక్చర్‌కి కావలసిన లొకేషన్స్ చూడాలి. ముఖ్యంగా మా ఫిల్మ్‌లో కొత్త హీరోయిన్‌కి పరిచయం చేద్దామని అనుకుంటున్నాను".

"మంచిదిరా యాద్గిరి ! కానీ, ఈ విషయంలో నేనేం చేయగలను? సినీఫీల్డ్ అంటేనే నాకు ఎలర్జీ అనేసంగతి నీకు తెలుసుగదా?"

"నిజమేరా ! కానీ, మురళీ ! నువు చేయగలిగిందే చెబుతాను విను. నీకు తెలిసినవాళ్లు అందమైన అమ్మాయిలుంటే నాకు పరిచయం చేయి చాలు. మిగిలిన విషయాలు నేను మాట్లాడుకుంటాను".

"ఏరా యాద్గిరి ! నీ కంటికి నేనెలా కన్పిస్తున్నానురా? అమ్మాయిలను సప్లై చేసే బ్రోకర్ ననుకున్నావా..."

"ఒరే ! ఆగరా బాబూ ! పోనీ ఒక పనిచేయి. మీ స్టూడెంట్స్‌నే పరిచయం చేయి. హీరోయిన్‌కి ఎలాగూ డాన్స్ వచ్చి ఉండాలికదా, రెండు పనులూ అయిపోతాయి.

పక్కగది నుండి వినిపిస్తున్న మాటల్లో పిక్చర్, హీరోయిన్, డైరెక్టర్ మొదలైన పదాలు అమ్మాయిల సాధనకు అంతరాయం కలిగిస్తున్నాయి.

ఎంత దీక్షగా సాధన చేస్తున్నా, సహజగుణం వల్ల సంభాషణ వింటూనే ప్రాక్టీస్ చేస్తున్నారు. ఆ మాట లేవో తమగురించేనని తెలుస్తోంది.

పక్కగది నుంచి వచ్చిన మురళి, "అమ్మాయిలూ! మీకో శుభవార్త. ఇప్పుడు వచ్చిన నా స్నేహితుడు మంచి పేరున్న ఫిల్మ్ డైరెక్టర్. ప్రస్తుతం అతను తీయబోయే కొత్త సినిమాకు కొత్త హీరోయిన్‌ని పరిచయం చేయాలనుకుంటున్నాడు. అందువలన మన సంస్థలోని విద్యార్థుల్లో ఎవరైనా పనికి వస్తారనుకుంటే వారికి అవకాశం ఇస్తారు. ఫస్ట్ ప్రిఫరెన్స్ మన డాన్స్ స్టూడెంట్లకు. మీలో ఎవరూ అతనికి నచ్చకుంటేనే మలిప్రయత్నంగా ఉమెన్స్ కాలేజికి వెళ్లి అక్కడ చూస్తారు. ఈ రోజుకు ప్రాక్టీస్ ఆపండి.

"ముందుగా నేను చెప్పేదేమిటంటే — సినిమాలో నటించడానికి మీరు అంగీకరించినట్లయితేనే ఉదయం 10 గంటలకు ఇక్కడికి రండి. ఆ ఉద్దేశం లేనివాళ్లు మామూలుగా సాయంత్రం క్లాస్‌కి రావచ్చు. ఇందులో బలవంతం ఏమీలేదు. ఎందుకంటే సినీఫీల్డ్ అంటే నాకు నచ్చదు. కనుక ఆ విషయాల్లో నేను జోక్యం చేసుకోను. అతను నా ప్రాణస్నేహితుడు కనుకనే మొదటి అవకాశం మన విద్యార్థులకు ఇస్తున్నాడు. మరి బాగా ఆలోచించి మీ పేరెంట్స్‌తో మాట్లాడిన తరువాతే మీరు రావాలి ఉదయం 10 గంటలకు. ఈ రోజుకు వెళ్లి రండి."

"అలాగే మాస్టారు... వెళ్లొస్తాం."

వందనం ముగించి ఎవరిళ్లకు వారు వెళ్లారన్న మాటేగానీ, ఎవరికీ మనసు మనసులో లేదు. ఆ అవకాశం నాకు వస్తే బాగుండునని ఎవరికి వారే అనుకుంటున్నారు. వారి ఊహల్లో ఎందరో హీరోలు కనిపించి మాయమవుతున్నారు. తెల్లవారితే బాగుణ్ణు. ఈ సంగతి అమ్మా నాన్నలకు చెప్పలేదు. ఆఁ... ఇప్పుడెందుకు చెప్పడం. నాకైతే సినిమాలో నటించడం ఇష్టమే. ముందు సెలెక్ట్ అయితే అమ్మా నాన్నలను ఒప్పించడం పెద్దవిశేషం కాదు. ఇలా రకరకాలుగా ఒక్కో అమ్మాయి ఆలోచనలు సాగి తెల్లారింది.




అమ్మగారు: అన్నం యేస్కోడానికి గిన్నె తెచ్చుకోలేదే?

బిక్షగాడు: ఇంకా గిన్నెలు ఏం వాడతాం అమ్మగారు! ఏదైనా క్యారీబ్యాగ్ ఉంటే దానిలో వేసివ్వండి.

— జె.ఎం. విశ్వనాథ్, వెణకల్లు

ఉదయం 10 గంటలు కావస్తోంది. ముందు గదిలో...

యాద్గిరి తన పర్సనల్ డైరీ తీసి మురళికి ఏదో వివరిస్తున్నాడు. వాళ్ల సంభాషణలో లొకేషన్స్, హీరోయిన్, హీరో మొదలైన విషయాలు దొర్లుతున్నాయి. సరిగ్గా 10 గంటలు అయ్యేసరికి ఎనిమిది మందీ హాజరయ్యారు. ఎవరికి వారు ప్రత్యేకమైన శ్రద్ధతో తయారయిరావడం వలన సాధారణమైన అందం కూడా కళ్లకి ఇంపుగా కనిపిస్తూ ఉంది.

"నమస్కారం మాస్టారూ!"

"నమస్తే! అందరూ వచ్చారా! వెరీగుడ్!" ఆ గదిలో కూర్చోండి. యాద్గిరిగారు ఒక్కొక్కర్ని పిలిచి ఇంటర్వ్యూ తీసుకుంటారు."

"అలాగేనండీ!"

"మన డిస్కషన్ తర్వాత చూద్దాం. ముందు సెలక్షన్ కానివ్వరా!"

"ఓ... అలాగేరా! జస్ట్ ఒన్ మినిట్. నా కెమెరా రెడీ చేసుకుంటా. ఓ.కె. ఒకే మురళి! నువ్వు ఈ డైరీలో నేను చెప్పే విధంగా రాస్తుండు. ఒక్కొక్కర్ని పిలవరా..."

"అపర్ణా!"

ఈ ఇంటర్వ్యూలో నేనెలాగైనా నెగ్గేటట్టు చూడు భగవంతుడా! అని మనసులో కోటి దేవుళ్లకు మొక్కుకుని వచ్చింది అపర్ణ.

"నమస్కారమండి!"

"నమస్తే, కూర్చోమ్మా!"

"? ? ? ? ?"

"ఫరవాలేదు కూర్చోమ్మా. ఆ ఇప్పుడు నేనడింగిందానికి సూటిగా సమాధానం చెప్పాలి. ఒకే?!"

"అలాగేనండి."

"మీ నాన్నగారేమి చేస్తుంటారు?"

"ఎం.ఆర్.ఒ.నండి!"

"వెరీగుడ్! మరి నువ్వు సినిమాల్లో నటిస్తానంటే ఒప్పుకుంటారా?

"ఒప్పిస్తానండి. ఒప్పుకుంటారు కూడా. ఎందుకంటే నేనొక్కతినే సంతానం కనుక నేనడిగింది మా డాడీ కాదనరండి."

"ఓ... ఒక ప్రాబ్లమ్ సాల్వ్ అయింది."

"నీ వయసెంతమ్మా?"

"పద్ధెనిమిది."

"ఏం చదువుతున్నావు?"

"డిగ్రీ సెకండ్ ఇయరండి!"

"అర్రె! డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతుండగానే ఊర్వశికి సినిమా ఛాన్స్ ఇచ్చాను. ఈ రోజు గ్రేడ్ ఫస్ట్ హీరోయిన్ అయింది ఊర్వశి! నువ్వుకూడా డిగ్రీ సెకండ్ ఇయర్! వెరీగుడ్!"

అపర్ణ ఊహాలోకంలో ... ఊర్వశి స్థానంలో తను... అభిమానులు, సన్మానాలు, అవార్డులు ఓహ్!

"చూడమ్మా, అపర్ణా! అక్కడ మంచి పొజిషన్‌లో నిలుచో. ఒక ఫోటో తీసుకుంటా... ఆ...అలాగే... క్లిక్... ఒకే."

"అపర్ణా! మొదటి పరీక్ష అయింది. సాయంత్రం ఆరు గంటలకు రెండో పరీక్ష ఉంటుంది. కాస్త మోడ్రన్ డ్రస్ వేసుకురా!"

"అలాగేనండి!"

"ఒక్కమాట. నేనేమడిగిందీ, నీవేమి చెప్పిందీ ఇక్కడితో విడిచిపెట్టు. మిగిలిన అమ్మాయిలకు చెప్పవద్దు. ఓ.కే!"

"వెళ్లిరామ్మా... సాయంత్రం 6 గంటలకు మరచిపోకు..."

"వస్తానండి. వెళ్ళొస్తా మాస్టారు...!"

"మంచిది వెళ్లిరా!"

"అపర్ణ పర్టిక్యులర్స్ రాసుకున్నావు కదా మురళి!"

"ఆఁ... అయిపోయిందిరా!"

"నెక్స్ట్!"

"దివ్యా !"

"రామ్మా, దివ్యా! అలా కూర్చో."

"నమస్కారమండీ!"

"నమస్తే..."

"మీ నాన్నగారేమి చేస్తుంటారమ్మా!"

"డిప్యూటీ కలెక్టరండి."

"వెరీగుడ్!"

"నీ ఏజెంతమ్మా!"

"పదహారు. ఇంటర్ చదువుతున్నానండీ!"

"అరె, విచిత్రంగా ఉందే!!! ఒరే మురళీ! షి ఈజ్ లక్కీ గాళ్‌రా! హీరోయిన్ హిమబిందు లేదూ? ఆమె ఫాదర్ కూడా డిప్యూటీ కలెక్టరే. ఆమెకి 16 సంవత్సరాలు ఉన్నప్పుడే సినీ పరిశ్రమకు నేను పరిచయం చేశాను. ఈ రోజు నెంబర్‌వన్ హీరోయిన్. ఈ అమ్మాయిలో కూడా బిందు పోలికలే ఎక్కువగా ఉన్నాయి. ఓ.కే. దివ్యా! అలా నిలుచోమ్మా ఒక్క ఫోటో! అఁ! అలాగే స్మైల్ ... ఒకే! చూడమ్మా దివ్యా! మొదటి పరీక్ష అయినట్టే. సాయంత్రం ఏడు గంటలకు రెండో పరీక్ష ఉన్నట్టు ఎవరికీ చెప్పకు. ఎందుకంటే అందులో పాస్ అయితే హీరోయిన్ అయిపోయినట్టే. ఒకే! సరిగ్గా ఏడు

గంటలకే రావాలి. ఐదు నిముషాలు కూడా ముందు రాకూడదు. తరువాత రాకూడదు. ఇది పంక్చువాలిటీని తెలియజేస్తుంది. ఒకే!"

"అలాగేనండి!"

"వెళ్లిరామ్మా!"

"వస్తానండి. నమస్తే మాస్టారు!"

"ఒరే మురళి పర్టిక్యులర్స్ రాశావా?"

ఇలా ఎనిమిది మంది ఇంటర్వ్యూలు జరిగాయి. అందులో మిగిలిన ఆరుగురికి ఏవో ప్రశ్నలు వేసి పంపే సరికి మధ్యాహ్నం ఒంటిగంట అయింది.

★ ★

సాయంత్రం ఆరు గంటలు..

అపర్ణ హీరోయిన్ లాగ తయారైంది. మోడ్రన్ డ్రస్ ఆమె అందాన్ని మరింత ద్విగుణీకృతం చేస్తోంది. చెల రేగుతున్న కోరికను బలవంతంగా అణచుకున్నాడు యాద్గిరి. మంచి లొకేషన్స్ ఫోటోలు తీసేందుకని వెళ్ళాడు మురళి.

"నమస్కారమండి"

"నమస్తే, నమస్తే, అపర్ణా ది బ్యూటిఫుల్ గాళ్. వెల్ కమ్....

గదిలో ఒంటరిగానున్న యాద్గిరిని చూసి కాస్త జంకుకల్గినా, రాబోయే ఛాన్స్ కోసం సరిపెట్టుకుంది అపర్ణ.

మాస్టారు లేరాండి !

లొకేషన్ ఫోటోలు తీయడాన్కి వెళ్ళారు. అయినా ఈ టెస్ట్‌లో మూడో వ్యక్తి ఉంటే ఇబ్బందిగా ఉంటుంది....

అపర్ణా ! నిన్ను చూసిన తర్వాత ఇంకెవ్వరికీ ఛాన్స్ ఇవ్వకూడదని గట్టిగా నిర్ణయించుకున్నాను. నువ్వు సెలెక్ట్ అయినట్లే. కాకపోతే చిన్న టెస్ట్ ఇది... నేను చెప్ప బోయేది జాగ్రత్తగా విని నటించడానికి ప్రయత్నించు. ఒ.కె.

అలాగే నండి....

సినిమా ఛాన్స్ ముందు జరగబోయేది ఏమిటి? అనే విచక్షణ లోపించి, యాద్గిరి చెప్పినట్లే చేయాలనుకుంది. యాద్గిరి మాట చతురతకు లోబడి అతను చెప్పినట్లు చేస్తోంది. వేసుకున్న డ్రస్ ఒక్కోటి ఆమె శరీరం నుంచి వేరైపోతోంది. కేవలం బ్రా, పేంటీస్‌తోనే మిగిలిన అపర్ణను హీరోయిన్ చేసి యాద్గిరి హీరోగా కౌగిలింతలు, చుంబనాలు, భంగిమలు సాగి సాగి తన సర్వస్వం అర్పించుకున్న అపర్ణకు జరిగింది తెలిసే సరికి చేయి దాటిపోయింది. అయినా ఈ నాలుగు గోడల మధ్య జరిగింది జరగనట్లే, అని మనసుకు సరిపెట్టుకుంది. హీరోయిన్ అన్న తర్వాత ఇలాంటివి తప్పదు. ఎవరు పతివ్రతలు అని తనకు తానే ధైర్యం చెప్పుకిని డ్రస్ వేసుకుంది.

విశ్రాంతిగా సిగరెట్ కాలుస్తున్న యాద్గిరి.

"అపర్ణా ! యూ స్వీటీ ! ఇంత మంది హీరోయిన్లను చూసాను నీ అంతటి అందాన్ని చూడలేదు. ఈ పిక్చర్‌లో నీవే హీరోయిన్.

టైం? ఆరు నలభై అయిదు నిముషాలు—

నిన్ను సెలెక్ట్ చేశాను అపర్ణా, మిగిలిన విషయాలు మురళి మాట్లాడుతాడు. రేపు ఇదే టైమ్‌కి రావాలి. ఒ.కె."

"అలాగే"

"మరచిపోవద్దు. రేపు సాయంత్రం ఒ.కె.?"



గవర్నమెంటు గుమస్తా గురునాథం ప్రభుత్వ డాక్టర్‌తో చెప్పాడు.

"నాకు ఆఫీసుకెళ్ళిన దగ్గర నుండి ఒక్కటే నిద్ర ముంచుకొచ్చేస్తుంది సార్...?"

"ఈ మాత్రం దానికే బంగారం లాంటి నా నిద్ర చెడగొట్టాలా?" నిద్రాభంగమైన డాక్టరు తిట్టాడు గురునాథాన్ని...

— తిప్పన వెంకటేశ్వరరావు (ధర్మవరం)

సమయం ఏడు గంటలు

"నమస్కారమండీ !"

"నమస్తే, నమస్తే.... ! హిమబిందు !"

"నిన్ను హిమబిందు అనే పిలుస్తాను. అభ్యంతరమా?"

లేదండి....(ఎక్కడికో వెళ్ళిపోయింది)

"వెరీగుడ్... చూడు హిమబిందూ ఇప్పుడు మురళి వస్తాడు" ఇప్పుడు జరగబోయే పరీక్ష మురళి పాస్ చేస్తేనే నువ్వు సెలెక్ట్ అయినట్లు అందు వలన ఎలా చెబితే అలా చేసి చూపించి శభాష్ అనిపించుకో. ఈ టెస్ట్ అయ్యేలోగా అలా ఏరియా చూసుకుని వస్తా....ఒరే మురళి....ఈ టెస్ట్ నువ్వు కండక్ట్ చేయరా"

"అలాగేరా!...."

"చూడు బిందూ...మురళి చెప్పినట్లు చేసి సెలెక్ట్ అవ్వు. నేను వెళ్ళివస్తా..."

"చూకు దివ్యా !"

"నాడు సినిమాలంటేనే ఎలర్జీ. కానీ ఏం చేయగలను. నిన్ను సెలెక్ట్ చేయడం కోసం కాస్త రిస్క్ తీసుకుంటున్నాననుకో. నేను చెప్పింది జాగ్రత్తగా విను. ఒక్కో భంగిమలో ఫోటో తీయాలి. ఫిజిక్ తెలుసుకోవాలి...యాక్టింగ్ పవర్ చెక్ చేయాలి. నువ్వు రెడీయేనా...?"

"నేను రెడీయేనండి...

సినిమా ఛాన్స్ అనే సరికి ప్రపంచమే శూన్యమైపోయి ఏదో లోకంలోకి వెళ్ళిపోయింది. అలా అనేకంటే యాద్గిరి, మురళి, దివ్యను నమ్మిచే విధానం అలాంటిది అంటే బాగుంటుంది...

ఒక్కో భంగిమ కోసం డ్రస్ ఒక్కోటి విప్పేసింది. ఒంటి మీద నూలు పోగైనా లేదనే సంగతి గుర్తుందో లేదో. అపర్ణ లాగే దివ్య కూడా...

"స్వీట్ సిక్టీన్! యు ఆర్ సెలెక్టడ్"

'థ్యాంక్యూ మస్టారూ!"

త్వరలోనే హీరోయిన్ కాబోతున్నావు. ముందు నన్ను మరిచిపోవు కదా!...

కంగ్రాట్యులేషన్ మిస్ హిమబిందూ....మా మురళి నిన్ను సెలెక్ట్ చేశాడు. ఇక నువ్వే కొత్త సంస్థకు హీరోయిన్‌వి ఒ.కె....

"థ్యాంక్సండీ!"

"ఆఁ రేపు ఇదే టైంకి రావాలి. మరచిపోవద్దు. ఎవరితోను అనకు ఒకే సారి హీరోయిన్‌వై తెరమీద కనిపించి అందరినీ సర్ప్రైజ్ చేసేయాలి ఒ.కె....?"

వెళ్ళిరామ్మా దివ్యా!

వస్తానండీ...

"స్వీట్ డ్రీమ్స్.....ఒ.కె...."

మరుసటి రోజు ఉదయం ఎప్పటిలాగానే అన్ని పనులూ జరుగుతున్నాయి. డాన్స్ స్కూలుకి తాళం వేసి ఉంది. మాస్టారు ఏదో పని మీద వెళ్ళుంటారనుకున్నారంతా. అలా 3వ రోజులు గడిచి పోయింది. అప్పుడు మొదలైంది ప్రశాంత్‌నగర్‌లో ప్రళయం. దివ్య, అపర్ణ కనిపించడం లేదు. వాళ్ళ ఇళ్ళలో కనీసం 2 లక్షలు విలువచేసే ఆభరణాలు, డబ్బు పోయింది. వాటికంటే విచిత్రం డాన్స్ స్కూల్ ఇంటి ఓనర్ భార్య కనిపించడం లేదు. ఆమెతో బాటుగా ఆ ఇంట్లో అతివిలువైనవి లక్షాయాభై వేల వరకు వస్తువులు, సొమ్ము పోయాయి.

★ ★

5వ రోజు దివ్య, అపర్ణ, ప్రశాంత్ కాలనీ చేరుకున్నారు. తల్లిదండ్రులుకి అసలు విషయం తెలిసింది. కానీ ఏం చేయగలరు. సంఘంలో పరువు ప్రతిష్ఠలు పోతాయి. దానికి తోడు అమ్మాయిలు కనుక పెళ్ళి జరగడం కష్టం. ఇలా అన్ని విధాలా ఆలోచించి, ఏమీ అనలేక, ఏమీ జరగనట్లే ఊరుకున్నారు....

"వారం రోజుల తర్వాత డాన్స్ స్కూల్ ఓనర్ భార్య కట్టుబట్టలతో ఇల్లు చేరుకుంది. ఎక్కడికెళ్ళావు? ఏం జరిగింది?" ఇలా సవాలక్ష ప్రశ్నలేసిన భర్తకు ఒకటే సమాధానం.

నన్నేం అడక్కండి. నా కర్మకాలి ఏదో జరిగింది. మళ్ళీ నన్ను ఏమైనా అడిగితే ఇప్పుడే ఇక్కడే ఉరేసుకు ఛస్తా...

పాపం నిర్భాగ్యుడు లోకం పోకడకు జడిసి ఏమీ ఎరగనట్లు ఊరుకున్నాడు.

★ ★

శాంతినగర్.... విజయవాడలో...

"శ్రీశ్రీశ్రీ మురళీ నృత్య కళానికేతన్ ప్రారంభమైంది. ఆనాటి సభకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎం.ఎల్.ఏ., మంత్రి లాలూచీ రావుగారు విచ్చేసి, కళారంగాన్ని గూర్చి తనకున్న మిడిమిడి జ్ఞానంతో ఉపన్యాసం దంచేస్తున్నారు. కళాకారుడు మురళీ గురించి తెలియకునన్నా పిల్లాడు కనుక అతన్ని పొగిడేశాడు. కళ గురించి ఊకదంపుడు దంచేశాడు.

కళను కళంక పరిచే నీచులు. మన బలహీనతలను ఆసరా చేసుకుని బ్రతికే పయోముఖ విషకుంభాలు మీ ఊరూ వస్తాయి జాగ్రత్త.... ఇలా సాగిపోయింది అతని ఉపన్యాసం. మరి ఎవరు పయోముఖ విషకుంభాలో ఈ నాటి ఆడపిల్లలే జాగ్రత్తగా తెలుసుకుని మసులు కోవాలి.